# సైనికుల సేవలు వెలకట్టలేనివి

■ మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా


ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా, అధికారులు

మెదక్, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ) : సైనికుల త్యాగాల ఫలితంగా మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని మెదక్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జాతీయ సమైక్యత, సమగ్రతను కాపాడుతూ, దేశ రక్షణ కోసం పబ్లిక్ సర్వీస్‌లో ఉన్న ఉద్యోగులు కూడా సైనికుల మాదిరిగా దేశం కోసం సమయం వెచ్చించాలని, అవసరమైతే అదనంగా పని చేయాలన్నారు. రాజ్యాంగం 18 ఏండ్లు నిండిన అందరికీ ఓటుహక్కు కల్పించిందని, నైతిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సర్దార్ వలభాయి పటేల్ దార్శనికతతో లభ్యమైన దేశ ఏకీకరణ, దేశ సమగ్రత, భద్రత, ఐకమత్యానికి అంకితమవుతామని అధికారులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఒత్తిడులకు ప్రభావితం కాకుండా నిష్పక్షపాతంగా, నిర్భయంగా ఓటు వేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఆర్వో పద్మశ్రీ, ఏవో యునస్, బలరాం, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# రక్తదానంపై అపోహలు వద్దు

■ మెదక్ ఎస్పీ రోహిణిప్రియదర్శిని


రక్తదానం చేస్తున్న అదనపు ఎస్పీ (అడ్మిన్) మహేందర్

మెదక్ అర్బన్, అక్టోబర్ 31 : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో చివరిరోజు మంగళవారం అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మెదక్ ఎస్పీ రోహిణిప్రియదర్శిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రెడ్‌క్రాస్ సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. పోలీస్ సిబ్బంది, ప్రజలు, యువకులు రక్తదానం చేశాన్నారన్నారు. దేశం కోసం, రేపటి తరాల కోసం సంఘవిద్రోహ శుక్తులతో పోరాడి పోలీసులు ప్రాణత్యాగాలు చేశారని, వారి త్యాగాలను వెలకట్టలేనివని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అమరుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. రక్తదానం మహాదానమని, రక్తదానంపై అపోహలు వద్దన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్, సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్‌చంద్రబోస్, డీఎస్పీ ఫణీంద్ర, పట్టణ సీఐ వెంకట్, రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# బీజేపీని ఓడిస్తేనే రాజ్యాంగ పరిరక్షణ

■ డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్


సమావేశంలో మాట్లాడుతున్న డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

మెదక్ అర్బన్, అక్టోబర్ 31 : భారత రాజ్యాంగ స్థానంలో అధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్న బీజేపీని అధికారంలోకి రాకుండా ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో మెదక్ జిల్లా సమ్మిట్ రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యంగ రక్షణ, రిజర్వేషన్ల, పరిరక్షణ, సామాజిక న్యాయ సాధన, దేశావ్యాప్త ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం అమలు, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. దళితుల్లో చైతన్యం కల్పించడానికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్నామని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై పెద్ద ఎత్తున దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని ఆరోపించారు. బాధితులకు రక్షణగా నిలవాల్సిన ప్రభుత్వం పెత్తందారులకు కొమ్ముకాస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు సంగమేశ్వర్, డీబీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దుబాషీ, సంజీవ్ పాల్గొన్నారు.

## మైనంపల్లికి మెదక్

# ఇప్పుడు గుర్తొచ్చిందా?

- 13 ఏండ్లుగా ఏప్పడైనా వచ్చిండా?
- ఓట్ల కోసమే మైనంపల్లి వస్తుండు
- ప్రతిపక్షాల హామీలను నమ్మొద్దు
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కర్ణాటక గతే
- పేదలకు సన్నబియ్యం,రూ.400లకే గ్యాస్
- బీఆర్ఎస్ మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి


నస్కల్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

నిజాంపేట, అక్టోబర్ 31 : అమలు కాని హామీలను ఇస్తు ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాల (బీజేపీ, కాంగ్రెస్) మాయమాటలను ప్రజలు నమ్మొద్దని బీఆర్ఎస్ మెదక్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని నస్కల్, నందగోకుల్, నగరం, జడ్చెరువు తండాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి ప్రజలు అప్యాయంగా మంగళహారులతో స్వాగతం పలికారు.

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నది బీఆర్ఎస్సే అని, ఎమ్మెల్యేల టికెట్లు అమ్మకున్నది కాంగ్రెస్ అన్నారు. మూడు పంటలకు సరిపడా కరెంట్ ఇస్తూ కర్షకుల కడుపు నింపడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే, మూడు గంటల కరెంట్ సరిపోతుందని రేవంత్‌రెడ్డి కారు కూతలు కూస్తున్నారని విమర్శించారు. ప్రశాంతంగా ఉన్న మెదక్ నియోజకవర్గంలో మైనంపల్లి గొడువలు సృష్టిస్తున్నాడని ఆరోపించారు. 13 ఏండ్లుగా గుర్తుకు రాని మెదక్ నియోజకవర్గం ఇప్పుడు కొడుకు కోసం వచ్చాడని, ఎన్నికల్లో గెలవడానికి మోసపూరిత మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. రైతుబంధు పథకాన్ని ఆపేయాలని ఈసీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులకు ప్రజలు ఓటు రూపంలో బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కర్ణాటక గతే పడుతుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీ గుర్తు కారుకే ఓటు వేయాలని కోరారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తే తెల్లరేషన్ కార్డుపై ప్రతి సన్నబియ్యం, రూ.400 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. చల్మెడలో ఇటీవల మృతి చెం దిన యాదవరెడ్డి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.

ఓటమి భయంతోనే కాంగ్రెస్ కార్యకర్త ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడికి పాల్పడ్డాడని ఇది ప్రజాసామ్యానికి గొడ్డలి పెట్టు అని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ సిద్ధిరాములు, మాజీ జడ్పీటీసీ విజయలక్ష్మి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు రాజు, సర్పంచ్‌లు అనూష, కవిత, బాల్‌నర్సవ్వ, అరుణ్‌కుమార్, గేమ్‌సింగ్, ఎంపీటీసీలు బాల్‌రెడ్డి, సురేశ్, మండల కో-అప్షన్ సభ్యుడు గౌస్, పీఏసీఎస్ చైర్మన్లు కొండల్‌రెడ్డి, బాపురెడ్డి, బాదె చంద్రం, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ భాస్కర్‌రావు, సోషల్ మీడియా మండలాధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, మాజీ ఎంపీపీ సంపత్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సంగు స్వామి, ఏఎంసీ డైరెక్టర్లు వెంకటేశం, రవి, మంగ్యానాయక్, చల్మెడ మాజీ ఎంపీటీసీ కిష్టాగౌడ్, నాయకులు లక్ష్మీనర్సింహులు, సత్యనారాయణ, సుధాకర్, సుభాశ్, నాగరాజు, పర్శగౌడ్, రాజు, రంజిత్, లక్ష్మణ్, మహేశ్, నగేశ్, దయాకర్, ధర్మరెడ్డి, దుబ్బ రాజు, శ్రీనివాస్, ఎల్లం తదితరులు ఉన్నారు.


చల్మెడలో మృతుడు యాదవరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న పద్మాదేవేందర్‌రెడ్డి


జడ్చెరువు తండాలో గిరిజనులతో కలిసి మక్క రొట్టె తింటున్న పద్మాదేవేందర్‌రెడ్డి

# లక్ష మెజార్టీతో కేసీఆర్ విజయం తథ్యం

- విద్య, వైద్య రంగాలకు సీఎం కేసీఆర్ పెద్దపీట
- జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాగౌడ్, 'ఫుడ్' మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, 'టూరిజం' చైర్మన్ భూపతిరెడ్డి
- మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేటలో ప్రచారం
- తూప్రాన్ మండలంలోని కోనాయపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం


మనోహరాబాద్ : లింగారెడ్డిపేటలో మహిళలతో మాట్లాడుతున్న మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి

మనోహరాబాద్/ తూప్రాన్, అక్టోబర్ 27 : తెలంగాణలో విద్య, వైద్య రంగాలకు పెద్ద పీట వేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాశేఖర్‌గౌడ్, ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ భూపతి రెడ్డి అన్నారు. మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేటలో మంగళవారం బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహేశ్ ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, సీఎం కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, సీనియర్ నేత పెంటాగౌడ్, ఉప సర్పంచ్ ధర్మేందర్, ఆత్మకమిటీ డైరెక్టర్లు రాహుల్‌రెడ్డి, భిక్షపతి, నేతలు సుధాకర్‌రెడ్డి, నరేన్, ప్రభాకర్‌రెడ్డి, జావీద్‌పాషా, నరేందర్ గౌడ్, సాయిరాంగౌడ్ పాల్గొన్నారు.

**గజ్వేల్‌లో కేసీఆర్ విజయం తథ్యం**

గజ్వేల్‌లో లక్ష మెజార్టీతో కేసీఆర్ గెలుస్తారని ఫుడ్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు బాబుల్‌రెడ్డి, భగవాన్‌రెడ్డి అన్నారు. తూప్రాన్ మండలం కోనాయపల్లిలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రాణీసత్యనారాయణ, ఎంపీపీ స్వప్నవెంకటేశ్‌యాదవ్, సర్పంచ్ పాండు, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులుగౌడ్, మాజీ జడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, నేతలు రమేశ్, జంగం రమేశ్ పాల్గొన్నారు


తూప్రాన్ : కోనాయపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657